# జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ అసోసియేషన్స్ / యూనియన్స్ ఆఫ్ బి.ఎస్.ఎన్.ఎల్. ఎగ్జిక్యూటివ్ & నాన్ ఎగ్జిక్యూటివ్స్, ఆంధ్రప్రదేశ్ సర్కిల్

## 15-12-2011 - ఒకరోజు సమ్మెను జయప్రదం చేయండి! జిల్లా కేంద్రాలలో 8-12-2011న భారీ ర్యాలీలు విజయవంతం చేయండి!!

అనేక దఫాలుగా మేనేజ్‌మెంట్ దృష్టికి పెండింగ్‌లో వున్న సమస్యలను తీసుకొస్తున్నా సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీనికి నిరసనగా 16.11.2011న న్యూఢిల్లీలో జరిగిన జాయింట్ యాక్షన్ కమిటీ 15.12.2011న ఒకరోజు సమ్మె చేయాలనీ, ఈ ఒకరోజు సమ్మెకు ఉద్యోగులను సమాయత్తం చేయడానికిగానూ 8.12.2011న జిల్లా కేంద్రాలలో భారీ ర్యాలీలు నిర్వహించాలనీ నిర్ణయించింది.

### డిమాండ్లు

### 1. వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీము నిలుపుదల

బిఎస్ఎన్ఎల్‌లో లక్షమంది ఉద్యోగులకు వాలంటరీ రిటైర్‌మెంటు స్కీము అమలుచేయాలనీ, తద్వారా కంపెనీని లాభాల బాటలో నడపవచ్చనీ ప్రభుత్వం/మేనేజ్‌మెంటు బలవంతంగా విఆర్ఎస్‌ను ఉద్యోగులపై రుద్దాలని చూస్తున్నాయి. కంపెనీకి నష్టాలు ప్రభుత్వ విధానాల వల్ల వస్తున్నాయనీ, గ్రామీణ ప్రాంత సర్వీసుల నిర్వహణ కోసం ఉద్యోగుల సంఖ్య బిఎస్ఎన్ఎల్‌లో ఎక్కువగానే వుంటుందనీ, ఉద్యోగుల సేవలను సమర్థవంతంగా వాడుకోవడం ద్వారా కంపెనీని లాభాలలో నడపవచ్చనీ, కనుక విఆర్ఎస్ అమలును ఆపాలనీ జెఎసి డిమాండ్ చేస్తోంది.

### 2. ఐటిఎస్ ఆఫీసర్ల విలీనం

బిఎస్ఎన్ఎల్‌లో విలీనం కాకుండా గత 11 సంవతసరాలుగా డిఓటి ఉద్యోగులుగా కొనసాగుతున్న ఐటిఎస్ ఆఫీసర్లను వెంటనే బిఎస్ఎన్ఎల్ నుండి పంపించాలనీ, దఫదఫాలుగా ఐటిఎస్ ఆఫీసర్లను రిలీవ్ కాకుండా, వెంటనే అందరినీ పంపించాలనీ జెఎసి డిమాండ్ చేస్తోంది.

### 3. రద్దు చేసిన మెడికల్ అలవెన్సు, లీవ్ ఎన్‌క్యాష్‌మెంటు, ఎల్‌టిసిలను పునరుద్ధరించాలి

ఆర్థిక కారణాలను సాకుగా చూపుతూ ఇటీవల రద్దు చేసిన మెడికల్ అలవెన్సు, లీవ్ ఎన్‌క్యాష్‌మెంటును, ఎల్‌టిసిని వెంటనే పునరుద్ధరించాలి.

### 4. కంపెనీ నష్టాలతో సంబంధం లేకుండా బోనస్ చెల్లింపు

కంపెనీ నష్టాలను కారణంగా చెబుతూ, గత సంవత్సరం, ఈ సంవత్సరం బోనస్ చెల్లింపును మేనేజ్‌మెంట్ తిరస్కరించింది. కంపెనీ నష్టాలతో నిమిత్తం లేకుండా ఉద్యోగులందరికీ బోనస్ చెల్లించాలి.

### 5. 78.2% డి.ఎ. విలీనంతో వేతన సవరణ చేయాలి

ఐటిఎస్ అధికారులకూ, అనేక ఇతర ప్రభుత్వరంగ సంస్థలలో జరిగిన విధంగానే 78.2% డి.ఎ.తో వేతన సవరణ చేయాలి.

### 6. పరికరాల కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

జిఎస్ఎం పరికరాలు, బ్రాడ్‌బ్యాండ్ మోడెమ్‌లు, కేబుల్, ట్రాన్స్ ఎస్ఎంఎస్‌లు లాంటి పరికరాల కొరత వల్ల బిఎస్ఎన్ఎల్ మార్కెటింగ్ వ్యాపారం, ఆదాయం తగ్గిపోతున్న దృష్ట్యా పరికరాల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి.

**7. ప్రభుత్వం తీసుకోవాల్సిన విధాన నిర్ణయాలు**

అ) గ్రామీణ ప్రాంత సర్వీసుల నిర్వహణ ద్వారా బిఎస్ఎన్ఎల్‌కు ఏటా వస్తున్న 10,000 కోట్ల రూపాయల నష్టాన్ని 1999 టెలికం విధానం ప్రకారం ప్రభుత్వమే భరించాలి.

ఆ) ప్రస్తుతం స్కేలు మాగ్జిమం పై బిఎస్ఎన్ఎల్ చెల్లిస్తున్న పెన్షను కంట్రిబ్యూషనును మూలవేతనం పై మాత్రమే చెల్లించేలా సవరణ చేయాలి.

ఇ) బ్రాడ్‌బ్యాండ్ వైర్‌లెస్ యాక్సెస్ స్పెక్ట్రమ్ ఇప్పటికే బిఎస్ఎన్ఎల్ ప్రభుత్వానికి సరెండర్ చేసిన కారణంగా లైసెన్సు ఫీజు మొత్తం 8313 కోట్లు వెంటనే తిరిగి చెల్లించాలి.

ఈ) లైసెన్సు ఫీజులు చెల్లించకుండానే అనేక రాష్ట్రాలలో అక్రమంగా 3జి సర్వీసులు ఇస్తున్న ప్రైవేటు టెలికం కంపెనీల లైసెన్సులు రద్దు చేయాలి.

ఉ) సమర్థవంతమైన విధానాన్ని రూపొందించి, బిఎస్ఎన్ఎల్‌కు చెల్లించాల్సిన యాక్సెస్ డెఫిసిట్ ఛార్జీలను పునరుద్ధరించాలి.

ఊ) కార్పొరేటీకరణ సమయంలో హామీ ఇచ్చిన విధంగా బిఎస్ఎన్ఎల్‌కు లైసెన్సు ఫీజు చెల్లింపు నుండి మినహాయింపు ఇవ్వాలి.

ఎ) నోషనల్‌లోను 7500 కోట్ల పై ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ వద్ద వసూలు చేసిన 14.5% వడ్డీ మొత్తాన్ని రద్దు చేయాలి.

ఏ) రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిన టెలికం అడ్వైజరీ కమిటీలను వెంటనే రద్దు చేయాలి.

**15-12-2011 నాటి ఒకరోజు సమ్మెను జయప్రదం చేయండి!!**

2-12-2012
హైదరాబాద్

ఇట్లు
**జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ అసోసియేషన్ & యూనియన్స్**
**ఆంధ్రప్రదేశ్ సర్కిల్**